
ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 26 | జూన్ | 2024
పేజీలు 8

## బాధ్యతలు స్వీకరించిన ఎంపిలు





ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, మహబూబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్ లు మంగళ వారం పార్లమెంటులో ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్ కూడా దేవుని పేరిట ప్రమాణం చేశారు. రఘురాంరెడ్డి ఇంగ్లీష్‌లో ప్రమాణం చేయగా పోరిక బలరాం నాయక్ తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

# నర్సరీలతో జరభద్రం..!

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నర్సరీలు



వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా పంటల సాగు విధానంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో విత్తన తయారీ మొదలు సస్యరక్షణ చర్యల వరకు వ్యవసాయ కంపెనీలపై ఆధారపడే వారు కాదు. కాని ఇప్పుడు విత్తన కొనుగోలు, సస్యరక్షణ మొదలు అన్నింటికి వ్యవసాయ పరిశ్రమలపై ఆధారపడుతున్నారు. ముఖ్యంగా మిర్చి సాగు విషయంలో రైతులు ఎక్కువగా సాలు తోటలను వేసే వారు. కొద్ది మంది రైతులు మొక్కలు నాటేవారు కాని ఇప్పుడు పెరిగిన కూలీల ఖర్చు, ఇతరత్రా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొక్క తోటలను ఎక్కువగా సాగు చేస్తున్నారు.

-ప్రజాపక్షం/ఖమ్మం

2 లో

- అనుమతుల విషయంలో ఉదాసీనత
- విత్తన కొనుగోళ్లపై పర్యవేక్షణ కరువు
- నష్టపోయిన రైతుల్లో నర్సరీ నారు కొనుగోలు దారులే ఎక్కువ

### కమ్యూనిస్టు పార్టీలో

# నిబద్ధతో పనిచేయండి



- సోములగూడెం ఎంపిటిసితో సహా 100 కుటుంబాలు సిపిఐలో చేరిక
- ఎర్రకండువాలు కప్పి ఆహ్వానించిన ఎంఎల్ఏ కూనంనేని

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : పార్టీలో చేరిన వారితో సహా ప్రజా సంఘాల బాధ్యులు ప్రజలతో మమే కమై నిబద్ధతో పార్టీ బలోపేతానికి పాటుపడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబ శివరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని సోము లగూడెం ఎంపిటిసి మద్దుల మోహన్‌రావు, బాలినేని వీరయ్య, లక్ష్మయ్య, జమ్ముల వెంకట్రావు, సత్యనారా యణ, పూసం నాగమణి, రాములమ్మల ఆధ్వర్యంలో కూనంనేని, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సమక్ష్యంలో సోములగూడెం, కమ్మరిగూడెం గ్రామల నుండి 100 కుటుంబాలు

మిగతా 2లో..

# చిగురించిన ఆశలు..!

## ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించడంతో రైతుల్లో హర్షం



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : బ్యాంకుల ద్వారా రైతులు తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తుండటంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమ వుతున్నాయి. రూ.2 లక్షల లోపు ఋణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామన్న ప్రభుత్వ హామీ నెరవేరబోతుండటంతో ఎదురు చూస్తున్నారు. విధివిధానాలు ఖరారు కాగానే రైతుల జాబీతాను లీడ్ బ్యాంకు విడుదల చేయనుంది. ఇందుకోసం వ్యవసాయ శాఖను అనుసందానం చేసుకుంటూ జిల్లాలోని అన్ని

మిగతా 2లో..

- వివరాలు సేకరణలో అధికారులు బిజీబిజీ
- విధివిధానాలు ప్రకటించగానే అర్హుల జాబితా లీడ్‌బ్యాంకు విడుదల
- 2023 డిసెంబర్ 9కి ముందు రుణాలన్నీ మాఫీ
- బిఆర్ఎస్ హయాంలో ఇబ్బంది పడ్డ రైతులు

# నర్సరీలతో జరభద్రం..!







ప్రజాపక్షం/ ఖమ్మం : వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా పంటల సాగు విధానంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో విత్తన తయారీ మొదలు సస్యరక్షణ చర్యల వరకు వ్యవసాయ కంపెనీలపై ఆధారపడే వారు కాదు. కాని ఇప్పుడు విత్తన కొనుగోలు, సస్యరక్షణ మొదలు అన్నింటికి వ్యవసాయ పరిశ్రమలపై ఆధారపడుతున్నారు. ముఖ్యంగా మిర్చి సాగు విషయంలో రైతులు ఎక్కువగా సాలు తోటలను వేసే వారు. కొద్ది మంది రైతులు మొక్కలు నాటేవారు కాని ఇప్పుడు పెరిగిన కూలీల ఖర్చు, ఇతరత్రా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొక్క తోటలను ఎక్కువగా సాగు చేస్తున్నారు. తొలి దశలో రైతులే విత్తనాలు నాటి నారు పెంచి తిరగనాటుకునే వారు. కాని ఇప్పుడు నర్సరీల నిర్వహణ అతిపెద్ద వ్యాపారం గా మారింది. ప్రతి మండలంలోను పెద్ద సంఖ్యలో నర్సరీలను ఏర్పాటు చేసి మిర్చి రైతులకు నారు సరఫరా చేస్తున్నారు. నర్సరీల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని ఏఏ విత్తనాలను సాగు చేస్తున్నారు అనే వివరాలను వెల్లడించాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ఆధారాలను సైతం నర్సరీ యజమానులు అధికారులకు తెలపాల్సి ఉంది. కాని అధికారుల ఉదాసీన వైఖరి రైతుల పాలిట శాపంగా మారుతుంది. మిర్చి సాగు చేసి కల్తీల బారీనపడి కాత, పూత లేకుండా పోవడం, దిగుబడి గణనీయంగా తగ్గడం జరుగుతుంది. గత మూడేళ్ల కాలాన్ని పరిశీలిస్తే విత్తన దుకాణాల్లో కొనుగోలు చేసిన రైతుల కంటే నర్సరీల ద్వారా మిర్చి నారు కొనుగోలు చేసి సాగు చేసిన రైతులే నష్టపోయిన వారిలో ఎక్కువగా ఉన్నారు. నర్సరీ నిర్వహకులు ఎంత మేర విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. ఎటువంటి సస్యరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఎన్ని రోజుల నారు విక్రయిస్తున్నారు. సస్యరక్షణ చర్యలు ఏ మేరకు చేపడుతున్నారు అనే దానిపై వ్యవసాయ అధికారుల వద్ద కనీస వివరాలు ఉండడం లేదు. ఒక చోట అనుమతులు తీసుకోటం మరో చోట నర్సరీలు ఏర్పాటు చేయడం ఒక నర్సరీకి అనుమతి తీసుకుని ఎక్కువ నర్సరీలు ఏర్పాటు చేయడం చేస్తున్నారు. నర్సరీల విస్తీర్ణం పైన అధికారులకు సరైన సమాచారం ఉండడం లేదు. వ్యవసాయ అధికారులు సైతం నర్సరీల ఏర్పాటును అంతగా పట్టించుకోడం లేదు. మరి కొందరు వ్యవసాయ అధికారులు నర్సరీల ఏర్పాటును ఆర్థికంగా సొమ్ము చేసుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలోనే లక్ష ఎకరాల్లో మిర్చి సాగు చేస్తే 80 వేల ఎకరాలకు సంబంధించి మిర్చి నారును నర్సరీల వద్దనే కొనుగోలు చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులోల చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అధికార యంత్రాంగం వ్యవహరించకుండా నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. నాసి రకం విత్తనాలను వాడే నర్సరీల పైన, అనుమతులు లేకుండా నర్సరీలు నిర్వహిస్తున్న వారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# చిగురించిన ఆశలు..!



(మొదటిపేజీ తరువాయి)

బ్యాంకుల వారీగా రైతుల రుణ ఖాతాల వివరాలు సేకరిస్తున్నారు.

**ఎన్నికల హామీకి ఊపిరి...**

2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చి హామీ ఊపిరిపోసు కుంటుంది. అధికారంలోనికి రాగానే ఒక్కొక్క రైతుకు సంబంధించిన రూ.రూ. 2 లక్షల రుణం ఏక కాలంలో మాఫీ చేస్తామంటూ కాంగ్రెస్ మాట ఇచ్చింది. గత ప్రభుత్వం హయాంలో రుణం మాఫీ చేస్తామని చెప్పినప్పటికీ అది నెరవేరకపోవడంతో భారీగా అప్పులు పెరిగిపో యాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇవ్వడం రైతులు అప్పులు కట్టేం దుకు మొగ్గు చూపలేదు. దీంతో బ్యాంకుల్లో పెద్దమొత్తాల్లో రుణాలు పేరుకుపోయాయి. క్యాబినేట్ సమావేశం నిర్ణయం ప్రకారం 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9వ తేది లోపు తీసుకున్న పంట రుణాలకు మాఫీ వర్తించనుంది.


**రూ.1000 కోట్లు పైనే...**

జిల్లాలో ఉన్న రైతాంగం వ్యవసాయం కోసం బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటుంటారు. జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.1000 కోట్ల నుండి రూ.1500 కోట్ల వరకు రైతుల రుణాలు మాఫీ అయ్యే అవ కాశం ఉన్నట్లు తెలుస్తోంది. సన్న చిన్నకారు రైతులతో పాటు మధ్య, పెద్ద రైతులు కూడా ఉన్నారు. వీరిలో చాలా మంది రుణ మాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం రైతుబంధు తీసుకునే వారిలో 70 శాతం మందికి పైగా రుణాలు తీసుకుంటు న్నట్లు అధికారులు అంచనాలు వేస్తున్నారు. ప్రభుత్వం రూ.2 లక్షలను ఏకకాలంలో మాఫీ చేస్తామని చెప్పినప్పటికీ ఇంకా విధివి ధానాలు విడుదల చేయలేదు, విధానాలు వచ్చిన తర్వాత లీడ్‌బ్యాంకు ద్వారా రైతు రుణమాఫీ జాబితాను ప్రకటిస్తారు.

**ఇబ్బంది పడ్డ రైతులు...**

బిఆర్ఎస్ హయాంలో రైతులు ఇబ్బంది పడ్డారు. విడతల వారీగా రుణ మాఫీ చేయడం వల్ల రుణం పూర్తి స్థాయిలో మాఫీ కాలేదు. దశలవారిగా విడుదలైన రుణం బ్యాంకులో పేరుకుపోయిన వడ్డీలకే సరిపోయింది. చెప్పిన విధంగా రుణ మాఫీ చేసినట్లయితే రైతులకు ఊరట లభించేంది. కానీ అలా జరగలేదు. ఈ విషయంలో అప్పటి ప్రభుత్వానికి రైతుసంఘాల నేతలు విన్నవించినా, మొత్తుకున్న పట్టీంచుకోక పోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడక తప్పలేదు.

**అందరికీ రుణమాఫీ చేయాలి : ముత్యాల విశ్వనాథం, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు.**



ప్రభుత్వం ప్రకటించిన తేదీలతో సంబంధం లేకుండా బ్యాంకుల్లో రూ.2 లక్షల అప్పున్న ప్రతీ రైతు కు మాఫీ వర్తించేయాలి. త ద్వారా రైతులందరికీ మేలు చేకూరుతుంది. కటాఫ్ తేదీని ప్రకటించడం ద్వారా కొందరు రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉంది. దీనిని ప్రభుత్వం పరిగణ లోనికి తీసుకుని మరోసారి పరి శీలన చేయాలి

## కమ్యూనిస్టు పార్టీలో నిబద్ధతో పనిచేయండి

(మొదటిపేజీ తరువాయి)

సిపిఐలో చేరాయి. వీరికి కండువా కప్పిన కూనంనేని ప్రాథమిక సభ్యత్వాన్ని నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నిబద్ధతో కమ్యూనిస్టు పార్టీలో పనిచేయాలని, ప్రతీ ఒక్కరూ ప్రజా సంఘాల బాధ్యతలు స్వీకరించి పార్టీ మనుగడకు పాటుపడాలన్నారు. ఏ కార్య కర్తకు ఆపద వచ్చినా కంటికి రెప్పలా కాపుడుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా క్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వేలాది మంది పార్టీలో చేరుతున్నారని చెప్పారు. వారి నమ్మకానికి అనుగుణంగా, సమస్యల పరిష్కారా నికి పాటుపడతామని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతీ మారుమూల పల్లెను కూడా అభివృద్ధి చేసుకుందామని, ఇందుకోసం ప్రభుత్వం నుండి అధిక నిధులు రాబతామని చెప్పారు. గడిచిన ఆరు నెలల్లో శక్తి వంచన లేకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల మౌలిక అవసరాలైన విద్యా, వైద్యం. తాగునీరు, రహదారులు వంటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించుకుందాని. అసెంబ్లీ ఎన్నికల్లో నమ్మకంతో అసాధారణ మెజార్టీని అందజేశారని అందకు ప్రతీ ఒక్కరి నమ్మ కాన్ని ఒమ్ముకాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అంద డమే లక్ష్యంగా పనిచేసి తీరుతామని కూనంనేని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, పట్టణ కార్య దర్శి అడుసుమిల్లి సాయిబాబా, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుగ్గిరాల సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్, వెంకట్రావు, రమేష్, వెంకటేశ్వర్లు, విజయ్, శేఖర్, సతీష్, లాల్‌పాషా, చక్కరయ్య, గిరి, రంజిత్, వెంకటరమణ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షకు 2,226 మంది హాజరు

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షకు మంగళవారం 2,226 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఖమ్మం నగరంలోని ఎనిమిది సెంటర్లలో నిర్వహిస్తున్న ఈ పరీక్షకు ఉదయం జరిగిన పరీక్షకు 1,610 మందికి గాను 1,109 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 501 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 1,610 మంది అభ్యర్థులకు 1,117 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 493 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు.

# రైతు భరోసా అమలుకు పటిష్ట కార్యాచరణ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రైతు భరోసా పథకం అమలుకు పటిష్ట కార్యాచరణ చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ జి. చిన్నారెడ్డి, కోదండ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రాష్ట్రంలోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు భరోసా పథకం పై మంత్రి రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల నుండి అభిప్రాయ సేకరణను క్రోడికరించి రైతు భరోసా పై కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ మల్లారెడ్డి, ప్రస్తుత వానాకాలం నందు వివిధ దశలలో ఉన్న పంటలకు సంబంధించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్‌చందర్, కూసుమంచి, వి.వెంకటాయాలెం, తనికెళ్ల, కొర్లగూడెం, బోనకల్ రైతు వేదికల నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వి. వెంకటాయపాలెం రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత, శ్రీనివాసరావు, ఎంపిటిసిలు యరగర్ల హన్మంతరావు, కలింగరెడ్డి, సొసైటీ ఛైర్మన్లు తాతా రఘురాం, రావూరి సైదబాబు, సొసైటీ వైస్ ఛైర్మన్ రావెళ్ల శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖాధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అభిషేక్ ఆగస్త్య



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్‌గా అభిషేక్ ఆగస్త్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అభిషేక్ ఆగస్త్య ఖమ్మం కార్పోరేషన్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో కమిషనర్‌గా అభిషేక్ ఆగస్త్య బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌ను అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్, ఎస్ఈ రంజిత్, ఈఈ కృష్ణలాల్, డిప్యూటీ ఈఈ ధరణి, నవ్యజ్యోతి, ఏఈ సతీష్, ఎసిపి వసుంధర, మున్సిపల్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మేయర్ పునుకొల్లు నీరజను కమిషనర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. మంగళవారం రఘునాథ పాలెం మండల పరిధిలోని చిమ్మపుడి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదరించు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి మాట్లాడుతూ సంస్థను ప్రారంభించి నాలుగేళ్లు అయిందని ఈ నాలుగేళ్లు సంస్థకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సంస్థకు సహకరించిన అశ్విని ఫ్యాన్సీ బుక్ సెంటర్ వారికి సంస్థ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమణగుట్ట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. ఆరాధ్య, చిమ్మపుడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ, ఉపాధ్యాయులు నర్సింహారావు, మరికంటి రమేష్, నక్షత్ర, కాంపాటి బసవేశ్వరరావు, మోదుగు భాస్కర్, నవీన్, కిరణ్, వీరయ్య, రవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్‌రెడ్డిని కలిసిన నాగ్‌పూర్ టూ అమరావతి బాధిత రైతులు



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డిని ఖమ్మం రూరల్ మండలంలోని మంగళగూడెం, తీర్థా, కామంచికల్ గ్రామాలకు చెందిన నాగ్‌పూర్ టూ అమరావతి బాధిత రైతులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైవేతో రైతులు, ప్రజలకు ఏర్పడబోవు సమస్యలను వినిపత్రం ద్వారా విన్నవించారు. తీర్థాల టూ కోదూమురు వరకు సర్వీస్ రోడ్డుతో పాటు అన్ని గ్రామాల వద్ద రోడ్డు ఉండేలా చూడాలని కోరారు. అదేవిధంగా హైవే వలన రైతుల తమ విలువైన భూములను నష్టపోతున్నారని, మార్కెట్‌రేట్ ప్రకారం ఇప్పించేలా మంత్రి చొరవ తీసుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన దయాకర్‌రెడ్డి మంత్రి దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారం చేపించి, రైతులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు.

# బిజెపికి తగిన గుణపాఠం చెప్పిన దేశ ప్రజలు

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం



**ప్రజాపక్షం/ చింతకాని :** ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి దేశ ప్రజలు చెంప చెల్లుమనే విధంగా తగిన గుణపాఠం చెప్పారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రెండవరోజు రాజకీయ శిక్షణా తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఈసారి 400 స్థానాలు బిజెపికి దక్కుతుందని దేశ వ్యాప్తంగా బిజెపి నాయకులు విర్రవీగారని, కాని ప్రజలు మాత్రం కర్రుకాల్చి వాత పెట్టినట్లుగా గత పార్లమెంట్ స్థానాలు కూడా ఇవ్వలేదని అన్నారు. ఇండియా కూటమి గణనీయమైన స్థానాలను సాధించిందన్నారు. బిజెపి ఇతర పార్టీలపై ఆధారపడి అధికారంలోకి వచ్చిందన్నారు. మత ప్రాతిపదిక ఆధారంగా రాజకీయాలు చేయాలని బిజెపి కుట్ర పన్నుతుందని విమర్శించారు. ఆ కుట్రను అయోధ్య ఉన్న ఫైజాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు కూడా తిప్పి కొట్టారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మారుతున్న రాజకీయ పరిస్థితులకనుగుణంగా సిపిఎం నాయకులు, కార్యకర్తలు తయారు చేసేందుకే ప్రతి సంవత్సరం రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, నాయకులు వత్సవాయి జానకిరాములు, తోటకూరి వెంకటనర్సయ్య, బసవయ్య, నన్నక కృష్ణమూర్తి, పులి యజ్ఞ నారాయణ ఆలస్యం రవి, కాటబత్తిన వీరబాబు, రాచబంటి రాము, సీతారారెండ్డి, ఉపేందర్, లింగం కోటేశ్వరరావు, కిరణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి సిఎం రేవంత్‌రెడ్డి




**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** దేశానికి వెన్నుముక లాంటి రైతన్న కష్టాన్ని అర్థం చేసుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని తన క్యాంపు కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఒకే సారి రూ.2లక్షలు రుణమాఫీ చేయటం హర్షణీయమన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను పెట్టుబడి సమయంలో ఆదుకోవటం జరిగిందని, ఇచ్చినమాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇది పేద ప్రజలు, రైతుల కోసం పనిచేసే సమర్థవంతమైన ప్రభుత్వమని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం రైతుల పాలిట కల్పతరువుగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మ గౌరవ కవాతు ర్యాలీని జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** జులై 7తేదీన వరంగల్ జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ఆత్మగౌరవ కవాతుర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయకమిటీ ఉపాధ్యక్షులు,పాలేరునియోజకవర్గ ఇన్చార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి ఖమ్మంరూరల్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో నరేందర్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంద కృష్ణమాదిగ సారథ్యంలో ఒక కులసంఘం మూడుదశబ్దాలుగా వెనకంజవేయకుండా పోరాటం చేస్తుందన్నారు. ఎన్నో అవమానాలు, అవాంతరాలను అధిగమించి,చివరి దశకు చేరుకుందన్నారు. 30సంవత్సరాలు నిండుతున్న తరుణంలో ఆత్మగౌరవకవాతుర్యాలీని నిర్వహించడం జరుగుతుందని, మాదిగ..మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలోతరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. అనంతరం మద్దులపల్లి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గొడ్డుగొర్ల వసంతరావుమాదిగ, గొడ్డుగొర్ల రామకృష్ణమాదిగ, డీలర్ శ్రీనివాస్ మాదిగ, గొడ్డుగొర్ల వెంకటబుచ్చిమాదిగ, ఏపూరి వెంకటేష్‌మాది, సంజీవరావుమాదిగ, జి.వెంకట్‌మాదిగ, సిరిపురపు పుల్లయ్యామాదిగ, పాత కోటి వెంకటేష్‌మాదిగ, జి.నాగయ్యామాదిగ, బుర్ర శేఖర్‌మాది, పాత కోటి వెంకటేష్‌మాదిగ, జి.నాగయ్యామాదిగ, బుర్ర శేఖర్‌మాదిగ, సిరిపురపు వీరయ్యామాదిగ, గోపిమాది, గొడ్డుగొర్ల గణేష్‌మాది, ఇనపు సైదులుమాదిగ, శ్రీకాంత్‌మాదిగ, శ్రీనాథ్‌మాదిగ, కోట శంకర్‌మాదిగ, గొడ్డుగొర్ల కళీ ప్రసాద్‌మాదిగ, గొడ్డుగొర్ల వినోద్‌మాదిగ, గోపిలక్ష్మణ్ మాదిగ, చుంచు విజయ్‌మాది, చుంచు కిరణ్‌మాదిగ పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** వాహనాల ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు అమలు చేయటం జరుగుతుందని అశ్వారావుపేట ఎస్సై జితేందర్ రెడ్డి, దమ్మపేట ఎస్సై సాయికిషోర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ సర్కిల్ పరిధిలోని హైవే రోడ్డులో ప్రమాదాలు జరిగే ముఖ్యకూడళ్లల్లో పిఫాలు , ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రంలో హైద్రాబాద్, వైజాగ్, రాజమండ్రి, ఖమ్మం లాంటి మహానగరాలు వెళ్లే ప్రధాన రహదారి కావటంతో ఎక్కువ సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో సిఐ ఆదేశాల మేరకు సర్కిల్ పొడవున ప్రధాన రహదారిపై ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటుతో పాటు ట్రాఫిక్ చర్యల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మట్టిపోసిన పిఫాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాహనదారులు వీటిని గమనించి వాహనాలు నెమ్మదిగా నడిపి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సులభ కాంప్లెక్స్‌కు స్థల పరిశీలన




ప్రజాపక్షం-నేలకొండపల్లి : ప్రతీ మండల కేంద్రంలో సులభ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయటంతో మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో స్థలంను పరిశీలించారు. మండల కేంద్రంలో ఇప్పటికే ఓ సులభ కాంప్లెక్స్ ఉండటంతో మరోకటి నిర్మించేందుకు ప్రస్తుత ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని నిర్మించేందుకు అధికారులు స్థలం ను గుర్తించారు. పంచాయతీ కి చెందిన 100 గజాల స్థలంను ఎంపిక చేశారు. ఈ కాంప్లెక్స్ నిర్మాణం కు మొత్తం రూ.5. లక్షలు ఖర్చు అవుతుంది. కానీ ప్రభుత్వం రూ.2.10 లక్షలు మంజూరు చేశారు. మిగతా సోమ్ము ను గ్రామ పంచాయతీ నుంచి పెట్టుకోవాల్సి వస్తుంది. దీంతో అధికారులు తాము నిర్మాణం చేపట్టేందుకు నిధులు కొరత ఉన్నట్లు జిల్లా అధికారులకు వివరించారు. మొత్తం మీద స్థలం ను ఎంపిక చేసి అధికారులకు నివేదిక ను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువు తూముల మరమ్మతులు చేపట్టాలి



ప్రజాపక్షం-నేలకొండపల్లి : మండలంలోని చెరువుమాధారం చెరువు తూముల మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు కు వినతి పత్రం అందించారు. చెరువుమాధారం చెరువు లో నీరు నిల్వ ఉండకుండా నీరంతా లీక్‌ల వలన వృధా గా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కు ఉన్న మూడు తూములు లీక్ కావటంతో నీరు నిల్వ లేకుండా పోతుందని అన్నారు. అదే విధంగా నందిగామ బ్రాంచి కెనాల్ రెగ్యులేటర్ వద్ద షట్టర్లు మరమత్మలు చేపట్టాలని కోరారు. చెరువు ను నమ్ముకుని వ్యవసాయం సాగు చేసే రైతుల కష్టాలు తీర్చాలని వారు కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయితున్నందున్న వచ్చిన నీటిని నిల్వ ఉండేలా మరమ్మతులు చేపట్టాలని కోరారు. డీఈఈ సానుకూలంగా స్పందించినట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు అమరగాని యల్లయ్య, ఇంతియాజ్, లక్ష్మి నర్సయ్య, మస్తాన్, యం.నాగేశ్వరరావు, బూడిద బ్రహ్మం, పాలకుర్తి బొడయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధిర రైల్వేస్టేషన్‌ను సందర్శించిన డిఆర్ఎం



ప్రజాపక్షం/ మధిర : మధిర రైల్వే స్టేషన్‌ను మంగళవారం డిఆర్ఎం భరతేష్ జైన్‌కుమార్ సందర్శించారు. అమృత భారత్ కింద ఎంపికైన మధిర రైల్వే స్టేషన్‌కు మంజూరైన సుమారు రూ.25కోట్లతో స్టేషన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. మధిర రైల్వే స్టేషన్‌కు వచ్చిన డిఆర్ఎంను బిజెపి పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మధిర రైల్వే స్టేషన్‌లో నవజీవన్, లక్నో ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని, ఎర్రుపాలెం రైల్వే స్టేషన్‌లో శాతవాహన ఎక్స్‌ప్రెస్‌ను నిలుపుదల చేయాలని, మధిర పాత రైల్వేగేటు ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, మండల అధ్యక్షులు గుండా చంద్రశేఖర్‌రెడ్డి, నూతక్కి నర్సింహారావు, రైల్వే అధికారులు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి





ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : జూన్ 26వ తేదీన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపరిష్కారానికై చేపట్టనున్న ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంలో ప్రస్తుత రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీని ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 7నెలలు పూర్తి అవుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జలగంనగర్‌లోని మండలపరిషత్‌కార్యాలయంలో సూపరిండెంట్ సుధాకర్‌రెడ్డికి ధర్నాకు అనుమతునివ్వాలని కార్మికులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మి విష్ణువర్ధన్, జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్లపల్లి మోహన్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొరిని నాగరాజు, జిల్లా నాయకులు పంగ లాలయ్య, పెద్దపొంగు సైదులు, వంగర ధర్మేంద్ర, వాసం రాంబాబు, నరేష్, వెంకన్న, రామకృష్ణ, మునేష్ తదితరులు పాల్గొన్నారు.

### అక్షరమే ఆయుధంగా..

# ప్రజాపక్షం కథనాలతో చెరువుకు దక్కనున్న విముక్తి

**- ఎట్టకేలకు సర్వేచేసేందుకు సిద్ధమైన అధికారులు**
**- మట్టిమాఫియా,కబ్జాదారుల అడ్డగోలు ఆరోపణలు**


మట్టిమాటున...
ఏదులాపురం చెరువు కబ్జా..!


చెలరేగిన మట్టి మాఫియా..!

ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : అక్షరమే ఆయుధంగా ఏదులాపురం చెరువుపై ప్రజాపక్షం ప్రచురించిన అక్షర పోరాటం ఫలించబోతుంది. వరుస కథనాలతో ఎట్టకేలకు ఇరిగేషన్ అధికారులలో కదలికను తీసుకువచ్చింది. కబ్జాల వెలికితీతపై ప్రజలతో పాటు రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు కలిసిరావడంతో లక్ష్యాన్ని ముద్దాడబోతోంది. కానీ ఈ శుభపరిణామం మట్టిమాఫియాకు, కబ్జాదారులకు మాత్రం కొరకని కొయ్యగా మారింది. ఓ పక్క మట్టి మాఫియా ధనదాహానికి కళ్లెం పడగా..మరోపక్క కబ్జాదారులు బాగోతం బైటికిరాబోతుంది. దీంతో వారు ప్రజాపక్షం కథనాలపై బురదచల్లే ప్రయత్నం చేసినప్పటికీ అక్షర సత్యాలు ముందు అవి ఆవిరయిపోయాయి. ఏకంగా ఓ అధికారితో మీకు ఏం? కావాలంటూ రాయబారాలకు తెరలేపారంటే అతిశయోక్తి కాదు.

**మట్టిమాఫియా,కబ్జాదారుల చుట్టుకోబోతున్న ఉచ్చు...**

అధికారుల సాక్షిగా మట్టిమాఫియా,కబ్జాదారులు చేసిన పాపలపుట్టపగలబోతుంది. తమకేవరడ్డన్న రీతిలో సాగించిన పోకడలకు తగిన గుణపాఠం జరగబోతుంది. ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయబోతున్నారు. కబ్జాలను వెలికితీసి చెరువుకు హద్దులతో పాటు ట్రెంచ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అలాగే కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టే అవకాశం కనిపిస్తుంది. ప్రధానంగా కబ్జాకు కారకులైన మట్టిమాఫియా అక్రమంగా తోడి పోసిన మట్టి విలువను లెక్కించి,వారితో కక్కించబోతున్నారు. ఇంతటి విధ్వంసానికి పాల్పడటంపై ఉన్నతస్థాయి అధికారులు సీరియస్‌గా పరిగనించినట్లు తెలిసింది. అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు కనబరిచిన ఉదాసీనతపై ఆరా తీసినట్టు సమాచారం.

**చెరువుచెరను వెలుగులోకి తెచ్చిన ప్రజాపక్షం...**

మట్టితోలకాల మాటున జరిగిన చెరువు కబ్జాలు, విధ్వంసాన్ని కళ్ళకుకట్టినట్టుగా ప్రజాపక్షం వరుస కథనాలను ప్రచురించింది. చెలరేగిన మట్టిమాఫియా పేరుతో మొదటి కథనం జూన్ 22వ తేదీన ప్రచురితం చేసింది. అలాగే 23న మట్టిమాటున ఏదులాపురం చెరువు కబ్జా, 24న సర్వేతో నిగ్గు తేలనున్న ఏదులాపురం చెరువు, 25న అధికారుల సాక్షిగా..ఏదులాపురం చెరువును చెరబట్టారనే కథనాలను పతాకస్థాయిలో ప్రచురితం చేసింది. అధికారుల వివరణతో పాటు చెరువు విధ్వంసంను ఫోటోలాతో సహా ప్రజల ముందుంచింది. చెరువుచెరకు అక్షరరూపం ఇచ్చి ప్రజాపక్షం చేసిన పోరాటంపై ప్రజల అభినందనలను తెలిపారు. అధికారులలో కదలికతీసుకువచ్చి ఊరిజీవనాధరమైన చెరువుకు మంచి చేయడాంపై హార్షతిరేఖలను వ్యక్తం చేస్తున్నారు.

## మొక్కలు నాటిన వైద్య సిబ్బంది



ప్రజాపక్షం/గుండాల : జిల్లా వైద్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళ వారం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో వైద్య సిబ్బంది మొక్కలను నాటారు. ఔశద మొక్కలైన తులసి,రణపాల, నేల ఉసిరి వంటి మొక్కలతోపాటు ములగ, చింత, వెలగ, కరివే పాకు, చింత, జామ, నేరేడు మొక్కలను నాటారు. వైద్యులు మనీష రెడ్డి మాట్లాడుతూ మొక్కలు మనకు ప్రాణవాయువులే కాకుండా వివిధ రకాలుగా తోడ్పాటును ఇస్తాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పద్మ, పి సత్యం, రాఘవులు, బిక్ష, రమేష్, అరుణ, మంగవేణి, ధనమ్మ, కమల, అనసూర్య, మీన, మౌణిక, సంగీత, సత్తిబాబు పాల్గొన్నారు.

## వానాకాలం పంటల సాగుపై అవగాహన



ప్రజాపక్షం/ములకలపల్లి: రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరుపైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం వానాకాలంలో వివిధ పంటల సాగు విధానం, చీడ పీడల నివారణ, ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతో పాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. అందులో భాగంగా ప్రథమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూత నిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ది చేకూరుతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారులు, డివిజన్ చెందిన రైతులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొన్నారు.

## వానాకాలం పంటల సాగుపై రైతులకు అవగాహన



ప్రజాపక్షం/బూర్గంపాడు: మండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలచే రైతు నేస్తం పేరుతో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా వానాకాలంలో వివిధ పంటల సాగు విధానం, చీడ పీడల నివారణ, ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతో పాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన, ఎరువులు, పురుగుమందుల యాజమాన్యం నిమిత్తం రైతులకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్ర స్థాయిలో విధి విధానాలను రూపొందిస్తున్నారు. ఈ రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి ఏడిఏ తాతారావు, మండల వ్యవసాయ అధికారి ఆర్ శంకర్, ఏఈవోలు జెవిడి ప్రసాద్, నాగవైష్ణవి, రవితేజరెడ్డి, ఏడు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల సవరణకు తెరుచుకున్న సైట్లు..!

**- ప్రజాపాలన దరఖాస్తుల వివరాల నమోదులో పొరపాట్లు**
**- డేటా ఎంట్రీ ఆపరేటర్ల నిర్లక్ష్యానికి అర్హులు అవస్థలు**
**- వేలాది మందికి అందని ఆరు గ్యారెంటీలు**
**- దిద్దుబాటుకు అధికారుల చర్యలు**




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఎన్నికల కోడ్ ముగియడంతో అభయ హస్తం ఆరు గ్యారంటీల విషయంలో చోటు చేసుకున్న తప్పులను సరిదిద్దేంకు ప్రభుత్వం సైట్లు తెరిచింది. జనవరి నెలలో ఆరు గ్యారెంటీలకు అర్హులైన వారి నుండి ప్రభుత్వం పెద్ద ఎత్తున దరఖాస్తులు స్వీకరించింది. కానీ వేలాది మందికి అర్హుత ఉండి కూడా పథకాల ఫలాలు నేటికి కూడా పొందలేయపోయారు. దీంతో అప్పుల సవరణకు అవకాశం ఇవ్వాలంటే పెద్ద ఎత్తున డిమాండ్ పెరిగింది. ఇంతలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోనికి రావడంతో సవరణ నిలిచిపోయింది. ఇప్పుడు కోడ్ ముగియటంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు పూనుకుంది.

**అర్హుల నుండి దరఖాస్తులు...**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారపగ్గాలు చేపట్టిన వెంటనే ఆరు గ్యారెంటీల అమలుకు అర్హుల నుండి డిసెంబర్ 28 నుంచి మొదలు జనవరి 6వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో నియోజకవర్గం నుండి మొదలుకుని గ్రామస్థాయి వరకు గ్రామసభలు పెట్టారు. ఆ తర్వాత కూడా కార్యాలయాల్లో దరఖాస్తులు తీసుకున్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, రైతు భరోసా వంటి పథకాల కోసం అర్హులు పెద్ద ఎత్తున దరఖాస్తులు సమర్పించారు. జిల్లాలో అర్హులన వారికి దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాల ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు స్వీకరించిన దరఖాస్తులను ప్రత్యేక సిబ్బంది ద్వారా ఆన్‌లైన్ చేయించారు. ఈ క్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు చాలా చోట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆన్‌లైన్ పనిని ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. అయినప్పటికీ పొరపాట్లు దొర్లాయి. దీంతో చాలా మంది సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. తప్పులు దొర్లిన దరఖాస్తులను సవరించేందుకు గ్రామ స్థాయిలో గ్రామపంచాయితీ, మండల స్థాయిలో తహశిల్దార్, పట్టణాల్లో మున్సిపల కార్యాలయాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాని కోడ్ అమల్లోకి రావడంతో మహాలక్ష్మి పథకంలోని రూ.500గ్యాస్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ చాలా మందికి అందలేదు. మూడు నెలల తర్వాత మరోసారి తప్పుల సవరణకు అవకాశం దొరికింది.

**అర్హులు కేంద్రాల వద్ద పడిగాపులు...**

ఆరు గ్యారెంటీల పథకాల తప్పులు సవరణ చేసుకునేందుకు అర్హులు ఆయా కేంద్రాల వద్ద అర్హులు పడిగాపులు గాస్తున్నారు. పలు సందర్భాల్లో సర్వర్లు మొరాయించడంతోపాటు జనం ఇబ్బందులు పడుతున్నారు. పథకాలకు అర్హులు సామాన్య ప్రజలే కావడంతో పనులు వదులుకుని రావాల్సి వస్తోంది. సరిచేసేందుకు కూడా సిబ్బంది కూడా తక్కువగా ఉండటంతో కూడా ఇబ్బందులు ఎదరువుతున్నాయి. అధికారులు అర్హుల ఇబ్బందులను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


### 28 ఏళ్లుగా సేవ చేస్తున్నా..

# దేవాలయం నుంచి గెంటేశారు...





**ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ధర్నా**



ప్రజాపక్షం-నేలకొండపల్లి : దేవాలయంలో 28 ఏళ్ల నుంచి సేవలు చేస్తున్నా...కావాలని కొంత మంది స్వామి వారికి చేయకుండా బయటకు గెంటేశారు. తమకు న్యాయం చేయాలని దేవాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బాధితులు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని బైరాగి గుట్ట ఆంజనేయస్వామి దేవాలయం లో బైరవునిపల్లి గ్రామానికి చెందిన పర్వత రామారావు దంపతులు గత 28 ఏళ్ల నుంచి దేవాలయం లో ఉంటూ సేవలు అందిస్తున్నారు. పైసా తీసుకోకుండా దేవుడు సేవ లో నిమగ్నమయ్యారు. దేవాలయంలో ఉన్న ఓ గది లో నివాసం ఉంటున్నారు. దేవాలయం శుభ్రం చేయటం, రాత్రి కాపాలా కాయటం లాంటి పనులతో పాటు, అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతున్నారు. కానీ గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధి ఒకరు గుడిలో ఉండవద్దని బలవంతంగా బయటకు నెట్టేశారు. దేవుడు సేవ చేసేందుకు పక్కనే గుడారం ఏర్పాటు చేసుకుని పూజలు చేస్తుంటే అక్కడ కూడ ఉండనీయకుండా దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు మంగళవారం దేవాలయం వద్ద ధర్నా కు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఇటీవల దేవాలయం సమీపంలో గుప్త నిధులు ఉన్నాయని ప్రచారం జరగటంతో అప్పటి నుంచి తనను గుడిలో ఉండవద్దని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కానీ స్వామి కలలోకి వచ్చి రామాలయం నిర్మించాలని చెప్పాడని అంతవరకు తాను ఇక్కడే ఉంటానని రామారావు పేర్కోన్నారు.

# పెత్తందారులకు కొమ్ము కాస్తున్న పోలీసులు..!



**దళితులపై దాడి చేసిన రెడ్డి పెత్తందారులను తక్షణమే అరెస్ట్ చేయాలి**

ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : దళితులపై దాడి చేసిన రెడ్డి పెత్తందారులకు పోలీసులు కొమ్ముకాస్తూ దళితుల పట్ల వివక్ష చూపుతున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బచ్చల కూర వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని మేడిదపల్లి గ్రామంలో గత నెల 13వ తేదీన జరిగిన ఘర్షణలో వరిగడ్డి ఈరన్నతోపాటు అదే గ్రామానికి చెందిన మరికొందరి దళితులపై గ్రామ పెత్తందారులైన ఇందుర్తి శ్రావణ్ రెడ్డి మోర విజయపాల్ రెడ్డి మోర చంద్రారెడ్డి మరికొందరు అగ్రకులాల పెత్తందారులు దళితులపైన క్రరలు రాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేయగా దళితులు తీవ్రంగా గాయపడ్డారు. దళితుల పైన దాడి చేసిన పెత్తందారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి 45 రోజులు అవుతున్న ఇప్పటివరకు అరెస్టు చేయకుండా పోలీసులు పెత్తందారులకు కొమ్ముకాస్తున్నారని ఆయన విమర్శించారు. అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండ్ల సురేష్ నీ రాజకీయంగా అనగతొక్కడానికి కుట్ర పన్ని అక్రమ కేసు కట్టడం రాజకీయ ఒత్తిడితో పోలీసులు ఘర్షణలో లేని వ్యక్తిని ఎఫైర్ లో పేరు చేర్చడం చట్ట విరుద్ధం వెంటనే బండ్ల సురేష్ పేరును తొలగించి దళితులపై దాడి చేసిన రెడ్డి పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల దళిత సంఘాలన్నిటిని ఏకం చేసి దశల వారి ఉద్యమాలకు కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నందిపాటి మనోహర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుంటే టీ విరభద్రం, మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మొనట్రీరింగ్ కమిటీ సభ్యులు వంగూరి ఆనందారావు మాదిగ జాతీయ నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి పగిడిపల్లి బాబు, పగిడికత్తుల వీదయ్య మాదిగ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలి

ప్రజాపక్షం/ఆళ్లపల్లి: నేటికి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై పద్నాలుగు రోజులు కావస్తున్న పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని, నియామకాలు పూర్తయ్యే దాకా విద్యావాలంటీర్లను నియమించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ గౌరవ వేతనాలను చెల్లించాలని, మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో విద్య నభ్యసిస్తున్న బాల బాలికలకు ఉచిత నోట్ బుక్స్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. స్కూల్ మేనేజ్‌మెంగ్ గ్రాంట్ ముందుగానే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పెండింగ్ వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం ఆందోళనలు



ప్రజాపక్షం/కల్లూరు:పెండింగ్ వేతనాలు పెంచిన వేతనాలు కోసం ఉద్యోగభద్రత కోసం ఆందోళనలకు సిద్ధమవుతున్నామని మంగళవారం పంచాయతీ కార్మికులు ఎం పి ఓ ఏనుగు సురేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. కల్లూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు అందకపోవడం, పెండింగ్ వేతనాలు ఇవ్వకపోవడం, ఉద్యోగ భద్రతలో అలసత్వం వహించడం లాంటి సమస్యల కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతున్నామని, అదే విధంగా ఉన్నతాధికారులకు తమ సమస్యలను తెలియపరిచేందుకు అనుమతులు ఇవ్వాలని ఎంపీడీవో కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, శేషగిరిరావు, బాబురావు, పుల్లారావు పాల్గొన్నారు.

## పొంగులేటి , మువ్వా యూత్ వితరణ



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన మైలవరపు నాగేశ్వరరావు అనారోగ్యంగా ఉండటంతో వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి, మువ్వా యువసేన సభ్యులు మన్నే చంటి, కొడవటి అశోక్, మాదాల నారాయణ (బుజ్జి) గంద్ర ఉపేంద్ర, కోలా రాము, బాణాల సాయి, గంద్ర రాము, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తాం



ప్రజాపక్షం/ మధిర : ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని బిజెపి పార్టీ జిల్లా నాయకులు తాంద్ర వినోద్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మోడీ మూడోసారి ప్రధాని కావటం భారతదేశ చరిత్రలోనే సంచలనం అని అన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రజలికిచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం ద్వారా నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఖమ్మం జిల్లా ఎంపిగా పోటీ చేసిన తాను ఓటమి పాలైనప్పటికీ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ జిల్లా అభివృద్ధి కోసం బిజెపి తరుపున ప్రజల కోసం నిరంతరం పనిచేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, మండల అధ్యక్షులు గుండా చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత టీచర్లనే కొనసాగించాని ధర్నా

ప్రజాపక్షం/ మధిర : మండల పరిధి సిరిపురం గ్రామం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పాత టీచర్లనే కొనసాగించాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. మంగళవారం మధిర వైరా ప్రధాన రహదారిపై తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. పాత టీచర్ల వల్ల మా పిల్లలకు ఎంతో మేలు జరిగిందని, శివరామకృష్ణ, సంధ్యారాణి, సునిత టీచర్లను వేరే స్కూల్‌కు బదిలీ చేయటం వలన విద్యార్థులు చదువుల్లో వెనకబడిపోయారని, ఈ విషయమై ఎంఇఓకి వివరించి పాత టీచర్లనే కొనసాగించాలని విన్నవించినా పట్టించుకోవటం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పాత టీచర్లను నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు న్యాయం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



**ప్రజాపక్షం/కొణిజర్ల :** దేశంలో, రాష్ట్రంలో కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని బూర్జువా పార్టీలను ఎదుర్కొని పోరాడేది కమ్యూనిస్టులే నని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే సిపిఎం పార్టీ శిక్షణా తరగతులు మండలపరిదిలోని చిన్నగోపతి లింగాలభూషణం నగర్‌లో మంగళవార ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. గత పదిసంవత్సరాలుగా అడ్డగోలుగా పరిపాలన చేసిన ప్రధాని మోది మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో చతికల పడ్డాడని విమర్శించారు. కేంద్రంలోని బిజేపి దేశప్రతిష్టను దెబ్బతీసేలా నీట్ పరీక్ష పేపర్లు లీక్ జరిగిందని అన్నారు. నీట్ పరీక్షను రద్దు చేసి పేపర్ లీక్ చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకొని తిరిగి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో బొగ్గగనుల ప్రయివేటీకరణను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. కమ్యూనిస్టులకు ఓట్లు సీట్లుతో పనిలేదని పేదప్రజలకు న్యాయం జరగడానికి ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. సీట్లు లేవని కార్యకర్తలు ఎవరు అధర్యైపడొద్దని నాయకులు , కార్యకర్తలకు ధైర్యంనూరిపోసి దిశానిర్ధేశం చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సబ్యుడు కార్యదర్శి పోతినేని సుదర్శన్ , జిల్లా కార్యదర్శివర్గ సబ్యులు బూక్యా వీరభద్రం , జిల్లా కమిటి సబ్యులు తాళ్లపల్లి కృష్ణ , సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, జిల్లా కమిటి సబ్యులు బోయినపల్లి శ్రీనివాసరావు , చింతనిప్పు వెంకయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు , చింతపల్లి ప్రసాద్ , లింగాల దానయ్య, మోత్కూరి వెంకటేశ్వరరావు , దారగాని రాములు , బొడ్డుపల్లి సత్యం , మహబూబ్ అలీ , జట్ల రవి , కాటమయ్య, మోహన్‌రావు , తాళ్లపల్లి విజయ , కొచ్చెర్ల కుమారి , సరోజిని , షేక్ అబ్జల్ , వేములపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి జిల్లా మహాసభ తీర్మానాలపై దశలవారి ఉద్యమాలు

**-కనీస వేతనాలు కార్మిక చట్టాల పరిరక్షణ కోసం పోరాడతాం**
**-ఏఐటియుసి భద్రాద్రి జిల్లా**
**నూతన అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల, నరాటి**
**-నూతన కమిటీని ప్రకటించిన నేతలు**




**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** ఇటీవల సారపాకలో జరిగిన ఏఐటియుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ద్వితీయ మహాసభలో ఆమోదించిన తీర్మాన అంశాలపై దశలవారి ఉద్యమాలు చేపడతామని నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ తెలిపారు. ఏఐటియుసి జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో మంగళవారం జరిగిన నూతన ఆఫీస్ బేరర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మహాసభ 14 అంశాలను ఆమోదించిందని ప్రధానంగా ప్రభుత్వ రంగంలో స్కీముల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు క్రమబద్ధీకరించాలని, కనీస వేతనాలు సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మహాసభ డిమాండ్ చేసిందన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును బలోపేతం చేయడంతో పాటు చిరు వ్యాపారులకు కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయాలని, జిల్లాలోని ఎన్ఎండిసిని బలోపేతం చేయాలని, జిల్లాలో ఈ ఎస్ఐ ఆసుపత్రి నెలకొల్పాలని బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుచేయాలని, 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు ఏళ్లుగా కుదించే నిర్ణయాన్ని కేంద్రం మానుకోవాలని మహాసభ డిమాండ్ చేసిందని తెలిపారు. అనంతరం జిల్లా నూతన జిల్లా ఆఫీస్ బేరర్లను ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సాబీర్‌పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటేశ్వరరావు, అధ్యక్షులుగా కంచర్ల జమలయ్య, ప్రధాన కార్యదర్శిగా నరాటి ప్రసాద్, ఉప కార్యదర్శిగా గెడ్డాడు నగేష్, ఉపాధ్యక్షులుగా కె.సారయ్య, ఆర్.లక్ష్మి నారాయణ, బండి నాగేశ్వరరావు, కందుల భాస్కర్, ఎండి.యూసుఫ్, దుగ్గిరాల సుధాకర్,జి.వీరస్వామి, వంగా వెంకట్, వట్టికొండ మల్లికార్జున్‌రావు, గోనె మని, స్టేనపల్లి విజయ లక్ష్మి , బానోతు ప్రియాంక, జిల్లా కార్యదర్శులుగా దేవరకొండ శంకర్, పోగుల కోటేశ్వరరావు, వేల్పుల కోటేశ్వరరావు,వేల్పుల మల్లికార్జున్ రావు, ఎండి.నజీర్ అహ్మద్, పిట్టల రాంచందర్, జక్కుల రాములు, నేరెళ్ళ రమేష్, అన్నారపు వెంకటేశ్వర్లు, పాయం రత్నకుమారి, జి.వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అడ్డంకి సాయి, కోశాధికారిగా దాసం రత్నకుమారితో పాటు మరో 65 మందిని జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నూతన ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

# ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో క్రాంతి హవా

**ప్రజాపక్షం/వైరా:** ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించారనివిద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఓ ప్రకటనలో తెలియజేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో షేక్ సానియా 462/470, షేక్ రియాజ్ 462/470, బైపిసి విభాగంలో జి.భాగ్య లక్ష్మి 422/440, సిఈసి విభాగంలో ఎం.గౌతమి 470/500, ఎం.శ్రావణి, 444/500 ఎన్.భవాని 436/500, సిహెచ్.సౌజన్య 428/500, హెచ్ఈసి విభాగంలో ఎండి.ఫరీనా 440/500 రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా



సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ సిహెచ్.క్రిష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌కు సిమెంట్ బల్లల వితరణ

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడ పోలీస్‌స్టేషన్ నందు సిమెంట్ బల్లలు వితరణగా అందచేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు వెంకటనారాయణరెడ్డి మాట్లాడుతూ నిత్యం వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం వారికి ఎంతో ఉపయోగపడే సిమెంట్ బల్లలను సేవా ధృక్పధంతో ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎస్సై ఏడుకొండలు, డిస్ట్రిక్ డిఎల్‌టి కో ఆర్డినేటర్ దారా శ్రీనివాసరావు, ఎలెక్ట్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు, సెక్రటరీ నంబూరు కనకదుర్గ, శీలం వెంకటరెడ్డి, కటిక వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** లయన్స్ క్లబ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఇబ్బందుల్లో ఉన్న పలువురికి ఆర్థిక సాయం అందించారు. కొణిజర్ల మండలం కొణిజర్ల గ్రామానికి చెందిన కళావతికి రూ.9,500 లయన్స్ క్లబ్ ఆర్థిక సాయం అందించింది. పల్లిపాడులోని అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సిహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి చేయూతనివ్వడంలో లయన్స్ క్లబ్ ముందు వరుసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా బాధ్యులు సిహెచ్ వి శివప్రసాద్, ఎంపిడివో రోజా రమణి, ప్రభాకర్, డిపిసిరావు, కృష్ణారెడ్డి, హన్మంతరావు, జనార్థన్‌రావు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థికి నగదు పురస్కారం అందచేత

**ప్రజాపక్షం/ బోనకల్ :** ఇటీవల విడుదలైన టెన్త్ పరీక్షా ఫలితాల్లో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకుచెందిన వేమా అరవింద్ మండల ప్రథమ ర్యాంకు సాధించాడు. మంగళవారం భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ ఆధ్వర్యంలో తహశీల్దార్ పున్నం చందర్ చేతుల మీదుగా విద్యార్థి అరవింద్‌కు రూ.5వేలు నగదు అందచేయటం జరిగింది.



# గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి

**ప్రజాపక్షం/కారేపల్లి:** గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి అనంతరపు వెంకటాచారి అన్నారు. మంగళవారం ఆయన కారేపల్లిలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కొందరు గ్రామీణ వైద్యులపై ఐఎంసి డాక్టర్ల బృందం తనిఖీ చేసి భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపిల సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం శిక్షణ ఇవ్వాలన్నారు.



# శివాలయంకు రూ.1లక్ష విరాళం

**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మల్లినాథ మహానాగ శివాలయంకు నిత్య నైవేద్యం కోసం రూ.1లక్ష విరాళంగా మండేపూడి వెంకటేశ్వర్లు, కస్తూరి దంపతులు అందచేశారు. వీరి కుమారుడు శివకళ్యాణ్, కూతర్లు హాసిక, కేయల చేతుల మీదుగా మంగళవారం విరాళాన్ని అందచేయటం జరిగింది. గతంలో కూడా మండేపూడి వెంకటేశ్వర్లు ఆలయ పునర్నిర్మాణానికి, ఆలయ అభివృద్ధికి ఎంతగానో సహకరించటంతో పాటు ఆలయ అభివృద్ధికి రూ.1.25లక్షలు విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ పాలకమండలి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బారావు, బోయినపల్లి వెంకటేశ్వర్లు, తాళ్ళూరి రామారావు, మేక వేలాద్రి పాల్గొన్నారు.



# సూర్యతండా పాఠశాల సందర్శన

**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు యుపిఎస్ సూర్యతండా పాఠశాలను సందర్శించారు. పాఠశాల వాతావరణాన్ని పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థికి నాణ్యమైన బోధన చేయాలని, అదేవిధంగా న్యూఅడ్మిషన్ పెంచాలని విద్యార్థులు హాజరుశాతం పెంచాలని, ప్రతి నెల విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి యొక్క స్థితిగతులను విద్యార్థి తల్లిదండ్రులకు వివరించాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంగీలాల్, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కూలీల ఆటో బోల్తా..

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండలం మైలారం గ్రామ సమీపంలో వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా పడి 16 మంది కూలీలకు స్వల్ప గాయాలు కాగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని హుటాహుటిన కొత్తగూడెం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి 108ద్వారా తరలించారు. వైద్య సిబ్బందికి చికిత్సను అందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు, వారికి మనోధైర్యాన్ని చెప్పి సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా పరామర్శించారు. ఆయనతో పాటు పలువురు సిపిఐనాయకులు ఉన్నారు.



## కళకళలాడుతున్న

# రెవెన్యూ కార్యాలయాలు





**ప్రజాపక్షం/ ఖమ్మం :** గత నాలుగైదు రోజుల నుంచి రెవెన్యూ కార్యాలయాలు కళకళలాడుతున్నాయి. రైతు భరోసా, భూముల ధర పెంపు కారణాలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఐదు ఎకరాలు దాటితే రైతు భరోసా వర్తించదన్న వార్తల నేపథ్యంలో ఐదు ఎకరాలు పైబడిన రైతులు తమ భూములను విభజిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు భరోసాకు సంబంధించి ఎటువంటి నిబంధనలు విధించకుండా అమలు చేసింది. ఎంత భూమి ఉన్నా పరిగణలోకి తీసుకోకుండా రైతు బంధు ను వర్తింపజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరిట రూ. 15వేలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు దానిని అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. మంత్రులతో ఓ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. రేషన్ కార్డు, భూ పరిమితి అమలు అన్న విష

### రైతు భరోసా, భూముల ధర పెంపే కారణాలు

యాలు లీకు కావడంతో కొందరు రైతులు తమకున్న భూమిని తమ పిల్లల పేర విభజన చేస్తున్నారు. దీంతో రెవెన్యూ కార్యాలయాలు కళకళలాడుతున్నాయి. మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం భూముల విలువలు పెంచి ఆగస్టు ఒకటి నుంచి అమలు చేయనున్నామని ప్రకటించడంతో క్రయ, విక్రయదారులు రిజిస్ట్రేషన్లు చేయించుకునే పనిలో పడ్డారు. భూ విలువ మారితే అదనంగా ఖర్చు పెరుగుతుందన్న ఆలోచన విక్రయదారుల్లో ఉంది. వ్యవసాయ భూములకు సంబంధించి మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో చేరుకుని రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నారు.

## ముళ్ళపొదల్లో దర్శనమిస్తున్న

# పల్లె ప్రకృతి వనం వాటర్ ట్యాంకులు



**ప్రజాపక్షం/వైరా:** పల్లె ప్రకృతి వనాల్లో ఉన్న నీళ్ళ ట్యాంకులు ఇప్పుడు అస్తవ్యస్థంగా మారి ముళ్ళపొదల్లో పంట పొలాల్లో దర్శనమిస్తున్నాయి. వైరా మండలం ముసలిమడుగులో ప్రకృతి వనం వాటర్ ట్యాంక్‌లు ముళ్ళపొదల్లో దర్శనమిస్తున్నాయి. పల్లె ప్రకృతి వనాలను ఇప్పుడు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. వేల రూపాయల నిధులతో పల్లెప్రకృతి వనాల వద్ద వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. అలాంటి

### ముసలిమడుగు పొలాల్లో ప్రకృతి వనం వాటర్ ట్యాంకులు

వాటర్ ట్యాంకులు కొన్నిచోట్ల కనిపించకుండా ఉండటం మరికొన్ని చోట్ల కొంతమంది వాటిని సొంతానికి ఉపయోగించుకుంటున్నారు. అసలు పల్లె ప్రకృతి వనాలపై పర్యవేక్షణ ఎవరిది? వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎవరిది? ఎందుకంటే వేల రూపాయల నిధులు పల్లె ప్రకృతి వనాలకు కేటాయించారు. ఇప్పుడు అలాంటి పల్లె ప్రకృతి వనాలు పూర్తిగా ముళ్ళపొదులగా దర్శనమిస్తున్నాయి. అలాంటి ప్రకృతి వనాల్లో వే రూపాయల వాటర్ ట్యాంకులను కనీసం భద్రపరచాల్సిన బాధ్యత కూడా లేని స్థితిలో కనిపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని పల్లె ప్రకృతి వనాల వద్ద ఉన్న వాటర్ ట్యాంకులు అస్తవ్యస్థంగా లేకుండా చూడాలి. ఎవరో వాటిని సొంతాలకు తీసుకోకుండా చూడాలి. ఉన్న వాటర్ ట్యాంకులను వేరే ప్రభుత్వ కార్యకలాపాలకు వాడుకునే విధంగా ఏర్పాటు చేయడం పట్ల శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# కూసుమంచిలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నాడు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల పాల్గొన్నారు. ఇందులో భాగంగా రైతు భరోసా పథకం గురించి నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా పథకం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో, ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ మంది రైతులకు లబ్ధి చేకూరుతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడి అభిప్రాయాలను సేకరించడం జరిగింది. అదేవిధంగా ప్రతి రైతు వేదిక లో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించడం జరిగింది. అనంతరం ఈరోజు ప్రారంభమైనటువంటి స్పెషల్ క్రాప్ సర్వేను జాయింట్ కలెక్టర్, డీఏఓ మరియు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వానాకాలం లో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన మరియు ఎరువులు పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు యెస్.విజయ చంద్ర మరియు నాలుగు మండలాల ఏవోలు వాణి, అరుణకుమారి, సీతారాంరెడ్డి, నాగేశ్వరావు, 29 క్లష్టర్ల ఏఈవోలు మరియు రైతులు పాల్గొన్నారు.

## కూరగాయల ధరలను నియంత్రించండి : సిపిఐ



**ప్రజాపక్షం/ ఖమ్మం :** కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని కూరగాయల ధరలను నియంత్రించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం కోరారు. సిపిఐ ప్రతినిధి బృందం ఈ మేరకు మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్‌కు వినతి పత్రం సమర్పించారు. సామాన్య ప్రజలు కొనలేని స్థితికి కూరగాయలు పెరిగాయని టమాట, బీరకాయ వంటివి కిలో రూ. 100 దాటి పోయాయని దీంతో సామాన్యులు కూరగాయలు కొనే పరిస్థితి లేదన్నారు. ధరల నియంత్రణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, జ్వాలా నర్సింహారావు, సత్యనారయణ, అశోక్, సురేష్ నాయక్, యాకూబ్, కరీం, దుర్గానాథ్ తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు




**ప్రజాపక్షం/కొణిజర్ల :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని పలువురికి పలు సేవా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. కొణిజర్ల గ్రామపంచాయతీకి రు 80 వేల విలువచేసే ( ఫీజర్ ) శవాలను భద్రపరుచు బాక్సును లయన్స్ సభ్యుల సహకారంతో అందించారు. కొణిజర్ల గ్రామానికి చెందిన భర్తలేని నిరుపేదరాలైన కళావతికి రు 9 , 500 విలువగల కుట్టుమిషన్ ను అందించారు. పల్లిపాడు సర్కిల్‌లోని అంగన్‌వాడీ స్కూల్ పిల్లలకు రూ 10 వేలు విలువచేసే బౌల్స్ , స్పూన్స్ అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ గవర్నర్ సిహెచ్ వి శివప్రసాద్ మాట్లాడుతు నిరుపేదవారికి , పాఠశాల విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రీజినల్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ , అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి , కార్యదర్శి వేముల హనుమంతురావు , కోశాధికారి జనార్ధన్‌రావు , జోన్ చైర్మన్ డాక్టర్ డిసిసి రావు , కాకర్ల మల్లిఖార్జున్ , పాయల నాగేశ్వరరావు , సభ్యులు కమర్తపు కిరణ్ , అత్తులూరి గోవర్ధన్ , అబ్దుల్ అలీం , వంగవీటి నవీన్ , కొణిజర్ల ఎంపిడీఓ ఏ రోజారాణి , పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి , మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు , మాజీ జెడ్పీటిసి దొండపాటి రమేష్ , రవి , పోగుల శ్రీను , పాసంగి శ్రీను , సిడిపిఓ ఉషారాణి , సూపర్‌వైజర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రక్తహీనతకు దారితీస్తుంది



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి శరీరంలోకి సోకితే రక్తహీతకు దారితీస్తుందని జిల్లా ఉపాధికల్పన అధికారి వేల్పుల విజేత అన్నారు. మంగళవారం జిల్లాలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో ఈ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనంత కలిగి మనిషి నీరసించి పోతారని, వ్యాధినిరోదక శక్తి తగ్గిపోతుందన్నారు. గుండెనొప్పి, పక్షవాతం, రక్తపోటు, అంధత్వం, పిత్తాశయం రాళ్లు, గర్భదారణ సమస్యలు సంభవిస్తాయని చెప్పారు. అందుకే ప్రతీఒక్కరూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని, ఇందుకు కోసం వైద్య ఆరోగ్య శాఖ సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


# గజాల్లో అమ్మకాలు..కుంటల్లో రిజిస్ట్రేషన్లు



**-ప్రభుత్వ ఆదాయానికి గండి**
**-తహశీల్దార్ కార్యాలయాల్లో వరంగా మారిన కుంటల రిజిస్ట్రేషన్**


**ప్రజాపక్షం/వైరా:** రియల్ వ్యాపారుల కొత్త వ్యాపారినికి తెరలేపడం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కాని గజాల్లో కొనుగోలు కుంటల్లో రిజిస్ట్రేషన్లు ఇప్పుడు కొంతమంది తహశీల్దార్‌లకు ఒక వరంలా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రియల్ వ్యాపారులు ఎకరాల్లో పొలాలు కొని వాటిని గజాల్లో అమ్మకాలు నిర్వహించి రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు మాత్రం కుంటల్లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. రిజిస్ట్రేషన్‌కు ముందు కొంతమంది రియల్ వ్యాపారులు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్లు గురించి మాట్లాడి తర్వాత రిజిస్ట్రేషన్లు చేపిస్తున్నారు అనే ఆరోపణలు లేకపోలేదు. దాంతో భారీగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోతుంది. అదేవిధంగా ఎలాంటి ఎల్ఆర్ఎస్ అనుమతులు లేకుండా డిటిసిపి లేఅవుట్ అనుమతులు లేకుండా కొంతమంది రియల్ వ్యాపారులు రహస్య ఒప్పందాలు ఏర్పాటు చేసుకొని కుంటల్లో రిజిస్ట్రేషన్లు కొనసాగిస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఖమ్మం జిల్లాలో ఈ రకమైన కుంటలు రిజిస్ట్రేషన్‌లకు తెరలేపారని ఆరోపణలు లేకపోలేదు. భూములు కొనేది ఎకరాల్లో అమ్మకాలు చేసేది గజాల్లో రిజిస్ట్రేషన్ చేసేది మాత్రం కుంటల్లో దీంతో రియల్ వ్యాపరులకు ఖర్చులు బాగా తగ్గడం ఆదాయం పెరుగుతుంది. భారీగా రియల్ వ్యాపారులు ప్రతిచోట ఎలాంటి అనుమతులు లేకుండానే డిటిసిపి లేఔట్ లేకుండానే రియల్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. కొంత రైతే ఇష్టానుసారంగా ఎకరాల్లో పొలాలు కొని గజాల్లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో కొంతమంది కొనుగోలు చేసి వారు డబ్బులు కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా ఉన్న సందర్భాలు లేకపోలేదు. ఎందుకంటే రియల్ వ్యాపారులు చేసే సరికొత్త మోసానికి మేము ఎందుకు బలైపోవాలంటూ వెనకడుగేస్తున్నారు. గజాల్లో కొనుగోలు చేసినప్పుడు కుంటల్లో రిజిస్ట్రేషన్ చేస్తే రేపు ఇళ్ళనిర్మాణం చేపట్టాలంటే చాలా ఇబ్బందులు ఎదురవుతాయని బయానా కట్టిన డబ్బులు కూడా వెనక్కి తీసుకున్న సందర్భాలు లేకపోలేదు. అంటే రియల్ వ్యాపారులు కొంతమంది అధికారుల అండదండలతో గజాల్లో భూములు అమ్మి కుంటల్లో రిజిస్ట్రేషన్ చేసి మోసం చేస్తున్నారు అనే ఆరోపణలు లేకపోలేదు. జిల్లాలో కొంతమంది తహశీల్దార్ కార్యాలయాల్లో వారి కార్యకలాపాలకు అండదండలు ఉండడం వలనే గజాల్లో అమ్మకం కుంటల్లో రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇలాంటి రిజిస్ట్రేషన్‌లపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఎల్ఆర్ఎస్ లేకుండా ప్రభుత్వ డిటిసిపి లేఔట్‌లు లేకుండా రియల్ వ్యాపారం గజాల్లో అమ్మి కుంటల్లో రిజిస్ట్రేషన్ చేస్తున్న తీరుపై చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు



**-త్వరలోనే గుట్టకు హద్దులు ఏర్పాటు చేస్తాం**
**-కలెక్టర్ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ రద్దు**
**-విలేకరులతో వైరా తహశీల్దార్ శ్రీనివాసరావు**





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 98 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ గుట్ట ఆక్రమణకు గురైన మాట వాస్తవమేనని ఆ గుట్టను తప్పుడు ధృవీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్‌చేసుకోవడం జరిగిందని, ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేందుకు కలెక్టర్‌కు లెటర్ పెట్టడం జరిగిందని వైరా తహశీల్దార్ శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం తహశీల్దార్ శ్రీనిఆవసరావు తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ కొణతం అచ్చమ్మ 275.55 గజాల ఇంటి స్థలం ప్రభుత్వ గుట్టకు ఆనుకొని ఉంది. గుట్ట ఆనుకొని ఉండటంతో 275.5 గజాలు ఉన్న ఇళ్ళ స్థలాన్ని 709.5 గజాలుగా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం సాయిప్రియాంక పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. 275.5 గజాలు ఉన్నభూమి 709.5 గజాలు ఎలా అయిందని, గుట్టను రెవిన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగింది. తర్వాత ఆర్ఐ, మండల సర్వేయర్‌లను గుట్ట వద్దకు పంపించి విచారణ జరిపించి సర్వే చేపించడం జరిగింది. వారు ఇచ్చిన నివేదిక ప్రకారం 98 సర్వే నెంబర్‌లో ఉన్న గుట్ట భూమి సుమారు 403 గజాలు తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ శీలం సాయి ప్రియాంక పేరు మీద చేయడం జరిగిందని నిర్ధారించడం జరిగింది. వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా గుట్ట అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేందుకు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించడం జరిగింది. ఆ నివేదిక ఆధారంగా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ రద్దు చేపించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఎవరైనా ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.

# జూలై 1 నుండి దేశంలో పలు నూతన చట్టాలు అమలు




**- కొత్తచట్టాలపై అవగాహన కలిగి ఉండాలి**
**- ఎస్‌పి రోహిత్ రాజ్**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జూలై 1వ తేది నుండి దేశ వ్యాప్తంగా పలు నూతన చట్టాలు అమల్లోనికి రానున్నాయని, వీటిపై పోలీసులకు పూర్తి అవగాహన ఉండాలని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల్లో పోలీస్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. జూలై 1 నుండి కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, వీటికి అనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తచట్టాలైన భారత న్యాయ సంహిత (బిఎన్‌ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష (బిఎన్‌ఎస్‌ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం 2023 చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. చట్టాలను నేర్చుకున్నప్పుడే బాధితులకు న్యాయం చేయగలుగుతామని చెప్పారు. వీటి ద్వారా కేసు విధివిధానాలు, ధర్యాప్తు, న్యాయ విచారణ పద్ధతుల్లో మార్పులు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ఎమర్జెన్సీ పెట్టారు..



**ప్రజాపక్షం/భద్రాచలం :** దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ఎమర్జెన్సీ పెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ స్వార్థం కోసం అనేక మందిని జైళ్లలో పెట్టిందని. 1976 జూన్ 25 దినాన్ని నిరశిస్తూ బిజేపి ఆధ్వర్యంలో మంగళవారం బ్యాక్ డే చేస్తున్నట్లు బిజేపి జిల్లా నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా 1975లో జైలు జీవితాన్ని అనుభవించిన బిజేపి సీనియర్ నాయకులు, భద్రాచలం పట్టణ వాస్తవ్యులు మారెమళ్ల సుబ్బారావును కుటుంబ సమేతంగా సన్మానించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సుబ్బారావును అప్పటి ప్రభుత్వం చర్ల లో అరెస్టు చేసి రాజమండ్రి జైళ్లో 18 నెలలు పాటు ఉంచారని, ఈయన ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో కలిసి ఒకే గదిలో జైలు జీవితాన్ని అనుభవించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పదవి కోసం దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ఎమర్జెన్సీ విధించిందని చెప్పారు.ఈకార్యక్రమంలో నాయకులు కుంజా ధర్మారావు, ఏనుగుల వెంకటరెడ్డి, బాలు నాయక్, పసుమర్తి సతీష్, నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రామ్మోహన్ రావు, ముత్యాల శ్రీనివాస్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, హరీష్, సాయి, కేశవ్ తదితరతులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ పిఓగా బాధ్యతలు స్వీకరించిన రాహుల్



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐటిడిఏ నూతన పీఓగా బి రాహుల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఐటిడిఏ అధికారులు పుష్పగుచ్చాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన తాను నారాయణపేట్ ప్రభుత్వ పాఠశాల్లో 10వ తరగతి, నారాయణ్‌పూర్ చైతన్య కాలేజీలు ఇంటర్, బిటెక్ వరంగల్ నీట్ లో ఇఇఇ విభాగంలో పూర్తి చేసినట్లు తెలిపారు. బిటెక్ తర్వాత క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో హైదరాబాద్‌లో ఉద్యోగం సాధించానని, ఎన్‌పిడిసిఎల్‌లో ఏఇ గా ఉద్యోగం వచ్చిందని, రెండేళ్లపాటు ఉద్యోగానికి సెలవు పెట్టి ఢిల్లీలో సివిల్స్ కోచింగ్ తీసుకున్నట్లు చెప్పారు. తొలిసారే తనకు 272వ ర్యాంకు రాచ్చిందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో శిక్షణ పూర్తి చేసిన అనంతరం మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల కలెక్టర్‌గా విధులు నిర్వహించినట్లు, బదిలీల్లోభాగంగా ఐటిడిఏ పిఓగా బాధ్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఆదివాసీలు నివసించే ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని, సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు, వివిధ యూనిట్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సాగుచేస్తున్న రైతులకు మాత్రమే అందించాలి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రైతుభరోసా పథకంపై రైతులు తమ అభిప్రాయాలు రాతపూర్వకంగా అందజేయాలని వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను కోరారు. హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి, బూర్గంపాడు, చర్ల, కోయగూడెం, ములకలపల్లి మండలాల రైతు వేదికల ద్వారా పలువురు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం రైతు వేదిక వద్ద కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని రైతులు అభిప్రాయాలు చెప్పాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పాల్గొన్న 434 మందిరైతులు మాట్లాడుతూ రైతుభరోసా ద్వారా సాగుచేస్తున్న వారికి మాత్రమే లబ్దిచేకూరాలని, రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా వర్తింప జేయాలని విజ్ఞప్తి చేసి రాతపూర్వకంగా నివేదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి బాబూరావు, ఏడిఏలు రమేష్, రవికుమార్, అరుణ్‌బాబు, దీపక్ ఆనంద్, సాయినారాయణ, వివిధ మండలాల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.